# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 487 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ఆదివారం.12.10.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


దశదినకర్మ



కీ॥శే॥ బాణోతు లోక్యా నాయక్ గారు

ది. 06-10-2025 సోమవారం రోజున నా భర్త గారైన

**బాణోతు లోక్యా నాయక్ గారు**

స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.

దశదినకర్మ : ది.15-10-2025 బుధవారం రోజున అమ్మ ఫంక్షన్ హాల్, మారెమ్మ గుడి దగ్గర, రెడ్డిపల్లి గ్రా॥ ఖమ్మం రూరల్ మం॥, ఖమ్మం జిల్లా నందు జరుగును. కావున తెలియపరచటమైనది.

సెల్ : 9390492792
9160803679
8019067305
9000005078

ఇట్లు - భార్య
**బాణోతు సీతమ్మ**
మరియు కుటుంబ సభ్యులు

# "ఉచితాల ఊచకోతతో కాదు

## ప్రజల ప్రగతితో తెలంగాణ నిలవాలి!" ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్

హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రతినిధి నివాస్):
"తెలంగాణ రాష్ట్ర మహా ప్రభువులారా!
ఉచితాలతో ఊచకోత చేయకండి ఌ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడొద్దు,"
అని ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ గట్టిగా పేర్కొన్నారు.
"ప్రజల జీవితాల్లో ఉచిత పథకాల మాయాజాలం కాదు ఌ
బతుకు గమ్యం కావాలి, గౌరవ జీవితం కావాలి,"
అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
చుంచు కుమార్ మాట్లాడుతూ
"విద్యా వైద్యం ప్రతి పౌరుడి హక్కు, అది దానం కాదు, అది ధర్మం!"
అని స్పష్టం చేశారు.
ప్రజల చేతుల్లో పని, నైపుణ్యం, ఉపాధి హామీ ఉండాలి కానీ
ఉచితాల ఊపిరితో బతికే బానిస జీవనం కాదు అని ఆయన పేర్కొన్నారు.
"ఉచిత వైద్యం అంటే సేవ, మాయ కాదు"
ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన చికిత్స లేక ఎన్నో ప్రాణాలు చనిపోతున్నాయని,
ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక రుసుములు భరించలేక పేద కుటుంబాలు
జీవితాన్ని కోల్పోతున్నాయని ఆయన విచారించారు.
"ఉచిత వైద్యం అంటే మనసుతో చేసే సేవ,
కానీ నకిలీ హామీలతో మభ్యపెట్టడం కాదు,"
అని చుంచు కుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు.
"విద్యా వైద్యాలే విశ్వదీపాలు కావాలి"
ప్రజల సౌభాగ్యం కోసం ప్రభుత్వం కేవలం
నాణ్యమైన విద్య, వైద్యంపై దృష్టి సారిస్తే చాలు,
తెలంగాణ రాష్ట్రం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుందని ఆయన సూచించారు.
"దేశంలో 'ఏది ఉచితం' అనే మాట వినిపించకూడదు,
ప్రతి ఒక్కరికి హక్కుగా ఌ గౌరవంగా ఌ విద్యా వైద్యం అందించండి,"
అని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.
శ్రీశ్రీ – వేమన పదాలతో ప్రజా మేలుకోలు
"కొల్లగొట్టి యజమానులయి, బతుకుతెరువు లాక్కుని
'ఉచితం' అనే మాయతో మనసు మత్తెక్కిస్తే
సమాజం సజీవ సమాధి అవుతుంది!" – శ్రీశ్రీ స్వరంలో భావం
"పని లేక పంక్తి లేదు, పంక్తి లేక పంట లేదు
పంట లేక ప్రజలు బతకరు!" – వేమన జ్ఞాపకం



చుంచు కుమార్ వ్యాఖ్యలు ప్రజల్లో చైతన్య దీపం వెలిగించేలా,
"ఉచితాల ఊచకోత కాదు ఌ విద్యా వైద్యాల విశ్వదీపం కావాలి తెలంగాణ!"
అనే పిలుపుతో ముగిశాయి.
"పని చేసే చేతికి గౌరవం, చదువుకునే తలకి వెలుగు ఌ
ఇదే నిజమైన ఉచితం!"
అని ఆయన సందేశం దేశం మొత్తం ఆలోచింపజేసేలా మారింది.

# మహిళా జర్నలిస్టులకు ఘోర అవమానం

## భారత గడ్డపై తాలిబన్ల బరితెగింపు

## సమావేశానికి రాకుండా నిషేధాజ్ఞలు

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11

దేశ రాజధాని న్యూఢిల్లీలో ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ నిర్వహించిన ఒక సమావేశం యావత్తు దేశాన్ని సిగ్గుతో తలదించుకునేలా చేసింది. తాలిబన్ల అమానవీయశాసనాలకు ప్రతిరూపంగాఈ సమావేశంలో మహిళా జర్నలిస్టులను పూర్తిగా నిషేధించడం దేశవ్యాప్త కలకలానికి కారణమైంది. మహిళల హక్కులను కాలరాసే తాలిబన్ల నీచసంస్కృతి భారత గడ్డపై అమలు కావడం ఆశ్చర్యాన్ని, ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఈ నిషేధాన్ని భారత ప్రభుత్వం అనుమతించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.సమానత్వం, మహిళా సాధికారతకు నిలయమైన భారత్‌లో ఇలాంటి లింగ వివక్ష చర్యకు చోటు కల్పించడం దేశ ప్రతిష్ఠను ప్రశ్నార్థకం చేసింది.

తాలిబన్ల అహంకారం

శుక్రవారం ఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ముత్తాఖీతోపాటు వచ్చిన తాలిబన్ అధికారులే మహిళా జర్నలిస్టులను నిషేధించే నిర్ణయం తీసుకున్నారు. కేవలం పురుష జర్నలిస్టులకు మాత్రమే అనుమతి ఇచ్చారు. మహిళా జర్నలిస్టులను ఆహ్వానించాలని భారత అధికారులు సూచించినా తాలిబన్ బృందం ఆ సలహాను బేఖాతరు చేసింది. మన దేశంలో సమానత్వ సూత్రాలను ధిక్కరిస్తూ అహంకారంతో తాలిబన్ తీసుకున్న ఈ నిర్ణయం మన గడ్డపై మన ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమే అవుతుందన్న ఆగ్రహం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

రాజకీయ నాయకుల మండిపాటు...

ఈ ఘటనపై రాజకీయ నాయకులు తీవ్రంగా మండి పడ్డారు. మాజీ కేంద్ర హోం మంత్రి పీ చిదంబరం ఈ నిషేధాన్ని గట్టిగా ఖండించారు. మహిళా జర్నలిస్టులను అనుమతించక పోతే పురుష జర్నలిస్టులు బహిష్కరించి ఉండాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

తాలిబన్ల వక్రీకరణ...

ఈ సమావేశంలోమహిళల హక్కుల గురించి అడిగిన ప్రశ్నలను ముత్తాఖీ తెలివిగా తప్పించుకున్నారు. ప్రతి దేశానికి తమ దైనసంప్రదాయాలు,చట్టాలుఉంటాయని, వాటిని గౌరవించాలని ఆయన చెప్పారు.





ARAVINDA AYURVEDA HAIR OIL IS BEST SOLUTION
HAIR PROBLEMS
ARAVINDA AYURVEDA HAIR OIL
- DANDRUFF - HAIR FALL - ITCHY SCALP
- MIGRAINE FREE - THINNING HAIR - SPLIT ENDS
REDUCTION HAIR FALL AND DANDRUFF WITHIN 10 TO 20 DAYS OF USE.
TELANGANA & ANDHRA PRADESH
CONTACT : 8886084055

Pro. S. Bheema, S.Munna
Cell : 83176 60648, 6372481091.
Sri BS MOTORS శ్రీ బి.యస్ మోటర్స్
Car Services
The Best Service
24/7 SERVICE

సుగుణ హాస్పిటల్
ప్రసూతి మరియు మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
నార్మల్ డెలివరీకి అధిక ప్రాధాన్యత
24 గం॥లు వైద్య సేవలు | ఫార్మసీ ల్యాబ్ | ఎమర్జెన్సీ ప్రసూతి వైద్య సేవలు
డా॥ టి.సుగుణ
24/7 EMERGENCY SERVICE
ధనాల (L.G) ప్రసాద్ చౌదరి
మేనేజ్‌మెంట్
5-3-82, పాకబండ బజార్, సింధూర్
7661999222, 8883108108
BOOK APPOINTMENT
8883 108 108

# ఈ నెల 16న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

## సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ భేటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

ఇరిగేషన్ ప్రాజెక్టులు, మెట్రో రైల్ రెండో దశ ప్రాజెక్ట్ టెండర్లపై కీలక నిర్ణయం తీసుకోనున్న క్యాబినెట్ బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సందిగ్ధం ఏర్పడిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లొచ్చన్న హైకోర్టు ఉత్తర్వులపై సమాలోచనలు జరపనున్న మంత్రివర్గం

# ప్రధాని మోదీ ఏపీ టూర్ షెడ్యూల్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

ప్రధాని మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 16న ఉ. 7.50 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి కర్నూలు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకొంటారు. మ. 1.40 గంటలకు సుందిపెంట హెలిప్యాడ్ నుంచి నన్నూరు హెలిప్యాడ్కు చేరుకుంటారు. ఆ తర్వాత రాగ మయూరి గ్రీన్ హిల్స్ వెంచర్కు శంకుస్థాపన చేయనున్నారు. ఇక, సా. 4 గంటల వరకు బహిరంగ సభలో మోదీ ప్రసంగించనున్నారు.


# ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క.



**ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

తాడ్వాయి మండలం బీరెల్లి గ్రామానికి చెందిన మంకిడి పవన్(23) అదే గ్రామానికి చెందిన ఒకరు చనిపోగా వారి అంతక్రియలకు వెళ్ళి ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోగా వారి మృతికి మంత్రి సీతక్క సంతాపం తెలిపి వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలిపారు కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ ,తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 16న కర్నూలులో మోదీ సభ



**కర్నూల్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

కర్నూలులో ఈ నెల 16న సూపర్ జి.ఎస్.టి –సూపర్ సేవింగ్స్ విజయోత్సవ సభ నిర్వహించనున్నారు. దీనికి పి ఎం మోదీతో పాటు సీ.ఎం. డిప్యూటీ సీఎం, మంత్రి లోకేశ్ హాజరు కానున్నారు. ఆ రోజు ఉదయం మోదీ సున్నిపెంట హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డుమార్గంలో శ్రీశైలం ఆలయానికి వెళ్లి దర్శనం చేసుకుంటారు. తర్వాత సభా ప్రాంగణానికి వెళ్లి ప్రసంగిస్తారు. ఆ తర్వాత ఓర్వకల్లు ఎయిర్పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.

# హ్యాట్సాఫ్ సవితమ్మ

## విజయవాడ–గుంటూరు రహదారిపై రోడ్డు ప్రమాదం
## రోడ్డు ప్రమాద బాధితుడికి సపర్యాలు చేసిన మంత్రి
## తన ఎస్కార్ట్ వాహనం ద్వారా ఆసుపత్రికి తరలింపు
## మంత్రి సవిత స్పందించిన తీరుపై ప్రశంసల వెల్లువ



**గుంటూరు తాడేపల్లి నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మరోసారి తన మానవత్వాన్ని చూపారు. అధికార దర్పం కంటే ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే ఆమెకు అలవాటుగా మారింది. రోడ్డుపై ప్రమాదానికి గురై నిస్సహాయస్థితిలో పడివున్న వృద్ధుని లేపి, సపర్యాలు చేశారు. తన కాన్వాయ్ లోని వాహనంలోకి ఎక్కించి సమీప ఆసుపత్రికి తరలించారు. ఈ దృశ్యాన్ని చూసిన వాహనదారులు, పాదాచారులు మంత్రి సవిత మానవత్వాన్ని కొనియాడారు. శుక్రవారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో విజయవాడలో గాంధీ శిల్ప బజార్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించి, తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయానికి మంత్రి సవిత బయలుదేరారు. క్యాంపు కార్యాలయం సమీపంలోకి రాగానే విజయవాడ–గుంటూరు హైవేపై వడ్డేశ్వరం వైపు ద్విచక్ర వాహనంపై వృద్ధుడు వెలుతున్నాడు. తీవ్ర అనారోగ్యంతో వృద్ధుడు వెలుతున్న వాహనంపై నుంచి రోడ్డుపై పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. అదే సమయంలో అటుగా వెలుతున్న మంత్రి సవిత...తన కాన్వాయ్ ను ఆపి, వృద్ధుడికి నీరు తాగించి సపర్యాలు చేశారు. 108 వాహనం వచ్చే వరకూ ఆగకుండా, కొద్దిగా తేరుకున్న వృద్ధుడిని తన ఎస్కార్ట్ వాహనంలో సమీపంలో ఉన్న ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. హైపై ప్రమాదం చోటుచేసుకోవడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఎటువంటి అధికార దర్పం చూపకుండా మంత్రి సవిత స్పందించిన తీరు చూసి వాహనదారులు, పాదాచారులు కొనియాడారు. గతంలోనూ ఇదే రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలోనూ మంత్రి సవిత స్పందించిన తీరును గుర్తు చేస్తూ ప్రశంసలు కురిపించారు.

# బీసీ రిజర్వేషన్ తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

బీసీ రిజర్వేషన్ల అంశంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీవో నెంబర్ 9 అమలుకు సుప్రీం కోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది.బి తాజాగా హైకోర్టు ఆర్డర్ కాపీ విడుదల కాగా.. దానిని అధ్యయనం చేసిన అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం ప్రకటించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల జీవోను, ఎన్నికల నోటిఫికేషన్ అమలును నిలిపివేస్తూ హైకోర్టు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని, హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసి ఎన్నికల నిర్వహణకు అనుమతి కోరాలని, ఈ మేరకు సీనియర్ కౌన్సిల్తో వాదనలు వినిపించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు సమాచారం. దీంతో సోమవారం పిటిషన్ దాఖలు చేయనుంది. ఈ సందర్భంగా.. బీసీ రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ ఉద్ఘాటించినట్లు తెలుస్తోంది. ఎన్నికల ప్రక్రియ, నామినేషన్ల స్వీకరణ కూడా ప్రారంభమైనందున ఇందులో హైకోర్టు జోక్యం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో ప్రధానంగా వాదించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా జనాభా గణాంకాలపై సర్వే నిర్వహించి, బీసీ జనాభా 57.6% ఉన్నందున 42% రిజర్వేషన్లు కల్పించామని, దీనికి అనుగుణంగా రిజర్వేషన్ల పరిమితిని సవరిస్తూ చట్టం తీసుకువచ్చిన విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే. రిజర్వేషన్ల జీవో 9ను సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన బీ మాధవరెడ్డి, మరొకరు.. సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. రిజర్వేషన్లకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఎవరైనా అప్పీలు దాఖలు చేస్తే తమ వాదన వినకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వరాదని అభ్యర్థించారు.

# తెలంగాణ రైజింగ్ సర్వే. మీరూ పాల్గొనండి




**హైదర్ బాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి అత్యుత్తమ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. సీఎం రేవంత్రెడ్డి సారథ్యంలో తెలంగాణ రైజింగ్ విజన్–2047 డాక్యుమెంట్ తయారు చేస్తోంది. అందరి ఆలోచనలు, సూచనలకు ఇందులో ప్రాధాన్యమిస్తోంది. ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఈనెల 10 నుంచి 25వ తేదీ వరకు సిటిజన్ సర్వే చేపడుతోంది. తెలంగాణ భవిష్యత్ నిర్మాణంలో పాలుపంచుకునే పౌరులందరూ సర్వేలో పాలుపంచుకొండి.

# నల్గొండ జిల్లా పోలీసులపై మానవ హక్కుల సంఘం సీరియస్


NATIONAL HUMAN RIGHTS COMMISSION
MANAV ADHIKAR BHAWAN BLOCK-C, GPO COMPLEX, INA, NEW DELHI- 110023
Fax No.: 011-24651332 Website: www.nhrc.nic.in
(Law Division)
Case No.- 1296/36/7/2025

Date : 10/10/2025

To,
THE SUPERINTENDENT OF POLICE
SP Office, Police Headquarters, Nagarjunar Colony, Nalgonda, Telangana - 508001
NALGONDA TELANGANA
Email- sp@nlg.tspolice.gov.in

Sub : Complaint/ Intimation from

KARUPOTHULA REVANTH
2-35/A GAJULAGATTU
MAHABUBABAD , TELANGANA
506134
Email- revanthklaw051@gmail.com , Mob No- 8985771375

Subject: Action Taken Report Called for(ATR) -1296/36/7/2025.


Sir/ Madam,

The complaint/ intimation dated 25/09/2025, was placed before the Commission on 10/10/2025. Upon perusing the same, the Commission directed as follows:

The Commission received a complaint on 25.09.2025, about custodial torture in Nalgonda, Telangana. Upon pursuing the same the Commission directed as follows:

The complainant reports the custodial torture of Mr. Sai Siddu, a tribal youth and auto driver from Kothapet Thanda, Telangana. On 9 September 2025, Vadapalli Police unlawfully entered his home at night, dragged him out while asleep, and subjected him to caste-based abuse and third-degree torture at the police station, resulting in a fractured leg. His wife, Mrs. Bathimila Dina, was also verbally abused, when she intervened. Despite visible injuries, the victim was given only painkillers and threatened into silence before the court. The complainant alleges violations of constitutional rights, SC/ST Act provisions, and Supreme Court custodial safeguards, and seeks intervention for independent inquiry, suspension of accused officers, medical care, compensation, and prosecution under relevant laws.

Let a copy of the complaint be transmitted to the Superintendent of Police, Nalgonda, Telangana, Bihar, through


online mode, to ensure the needful action and submit the action taken report duly translated in English to the Commission within four weeks.

2. Accordingly, I am forwarding herewith a copy of the complaint/ intimation as an attachment for taking appropriate action in the matter as per the directions of the Commission. It is requested that an Action Taken Report be sent to the Commission within 4 weeks from the date of receipt of this letter.

3. *Any communication by public authorities in this matter may please be sent to the Commission through the HRCNet Portal (https://hrcnet.nic.in) by using id and password already provided to the public authorities (click Authority Login). Any Audio/ Video CDs/ pen drives etc. may be sent through Speed Post/ per bearer. The reports/ responses sent through email may not be entertained.*

Your's faithfully
Sd/-
Atul Kumar
ASSISTANT REGISTRAR (LAW)
M-5 Section
Ph. No. 011-24663287

CC to

Complainant Details
Case No. 1296/36/7/2025
KARUPOTHULA REVANTH
2-35/A GAJULAGATTU
MAHABUBABAD , TELANGANA
506134
Email- revanthklaw051@gmail.com , Mob No- 8985771375

Atul Kumar
ASSISTANT REGISTRAR (LAW)
M-5 Section
Ph. No. 011-24663287

నల్గొండ జిల్లాలో గత నెల సాయి సిద్దు అనే ఒక గిరిజన రైతుపై థర్డ్ డిగ్రీ చేసి, అతని భార్యను కులం పేరుతో దూషిస్తూ రెచ్చిపోయిన దామరచర్ల మండలం వాడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఈ ఘటనపై జాతీయ మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేసిన సామాజిక వేత్త రేవంత్ ఫిర్యాదు అందుకుని ఈ విషయంపై నల్గొండ జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసిన మానవ హక్కుల కమిషన్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్ను వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీఈ ఘటనపై విచారణ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నల్గొండ జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసిన జాతీయ మానవ హక్కుల కమిషన్

# ఏటూరునాగారంలో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క





**ఏటూరు నాగారం నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

పంచాయతీ రాజ్ విభాగం నుండి సింగరేణి వారి నిధుల నుండి కోటి రూపాయలతో ఆధునికంగా వెజ్ నాన్ వెజ్ మార్కెట్ భవన నిర్మాణం పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరునాగారం లో ఇంత పెద్ద ఎత్తున వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు బస్సు డిపో కూడా ఈ ప్రాంతంలో నిర్మించుకుంటే మూడు రాష్ట్రాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని దాదాపు 6 మండలాలకు అందుబాటులో ఉంటుంది అనే ఏటూరునాగారం లో డిపో నిర్మాణం జరుగుతుందని అన్నారు ఇప్పుడు మండల కేంద్రంలో కోటి రూపాయలతో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మించుకోవడం వల్ల దగ్గరలో ఉన్న ప్రాంత ప్రజలకు సహకారంగా ఉంటుందనే ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. మార్కెట్ నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేసి నిర్వాహకులకు అందించాలని అధికారులకు చెప్పారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు, పంచాయితీ రాజ్ ఈఈ ,రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ డాక్టర్ వరప్రసాద్ నాయకులు కార్యకర్తలు మహిళ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పుస్తకాలు నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయిపవన్ కల్యాణ్

## లక్ష్మీ పురి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన పవన్
## పుస్తకాలు చదవడం వల్లే మానసిక పరిపక్వత వస్తుందన్న పవన్
## పవన్ కల్యాణ్ తన అభిమాన నాయకుడని చెప్పిన మంత్రి సత్యకుమార్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 11 పుస్తకాలు చదవడం ద్వారానే మానసిక పరిపక్వత సాధ్యమవుతుందని, తన జీవితంపై పుస్తకాల ప్రభావం ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఏ విషయంలోనైనా సమతుల్యత పాటించడం చాలా ముఖ్యమని, తన ఆలోచనలను ఇతరులతో పంచుకోవడానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి పూర్వ సహాయ సెక్రటరీ జనరల్ లక్ష్మీ ముర్డేశ్వర్ పురి రచించిన 'ఆమె సూర్యుడిని కబళించింది' అనే పుస్తకాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పవన్ కల్యాణ్, సత్యకుమార్ యాదవ్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఒక పుస్తకం చదువుతున్నప్పుడు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటాం. ఏదైనా సాధించాలంటే పట్టుదల చాలా అవసరం. ఈ పుస్తకంలోని మాలతి పాత్ర





నన్ను ఎంతగానో స్ఫూర్తినిచ్చింది. ఆ పాత్రలో ధైర్యసాహసాలు, మేధస్సు, స్వాతంత్ర్య కాలం నాటి భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు కనిపిస్తాయి" అని వివరించారు. తన తల్లి వంట గది నుంచే ప్రపంచాన్ని చూశారని గుర్తుచేసుకున్నారు. భారతీయ ఆలోచనా విధానం నుంచే తాను వచ్చానని, మన దేశంలో స్త్రీకి అత్యున్నత గౌరవం ఉందని పవన్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ మహిళా విభాగానికి 'ఝాన్సీ వీర మహిళ' అని పేరు పెట్టినట్లు గుర్తుచేశారు. ఇదే వేదికపై పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను త్వరలోనే అమలు చేయబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, "పవన్ కల్యాణ్ నా అభిమాన నాయకుడు. నేను ఈ రోజు మంత్రిగా కాకుండా సాధారణ వ్యక్తిగా వచ్చి ఉంటే, మీ అందరితో కలిసి కింద కూర్చుని 'పవర్ స్టార్', 'ఓజీ' అని గట్టిగా అరిచేవాడిని" అని తన అభిమానాన్ని చాటుకున్నారు. మంత్రి వ్యాఖ్యలతో సభలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# బార్బడోస్ స్పీకర్కు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు ధన్యవాదాలు

**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ గౌరవ సభాపతి శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, బార్బడోస్ జాతీయ శాసనసభ స్పీకర్ ఆర్థర్ హోల్డర్ తో సమావేశమయ్యారు. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చినందుకు అయ్యన్నపాత్రుడు ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ అంతర్జాతీయ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించినందుకు హోల్డర్ను ఆయన అభినందించారు. ఈ సదస్సు కామన్వెల్త్ దేశాల మధ్య శాసనపరమైన అంశాలపై ఫలవంతమైన చర్చలకు వేదికగా నిలిచిందని అయ్యన్నపాత్రుడు కొనియాడారు. బార్బడోస్లో లభించిన ఆత్మీయ ఆతిథ్యానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు



తెలియజేశారు.

# వివాహ మహోత్సవ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర మంత్రి సీతక్క



**ఏటూరు నాగారం నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ కుమార్తె వివాహానికి మండల కేంద్రంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో హాజరై నూతన వధూవరులను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ఆశీర్వదించారు వారి వెంట ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,జిల్లా నాయకులు యూత్ నాయకులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వనదేవతలకు డిజిటల్ హుండీ




**ములుగు నివాస్ న్యూస్ అక్టోబర్11**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలోని వనదేవతలు సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లకు భక్తులు ఆన్లైన్ చెల్లింపులు చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. దర్శనం తర్వాత కానుకలు వేసేందుకు నోట్లు లేక చాలామంది ఇబ్బంది పడుతున్న విషయాన్ని అధికారులు గుర్తించారు. తాడ్వాయి కెనరా బ్యాంకు యంత్రాంగంతో మాట్లాడారు. మేడారం ప్రాంగణంలో %ు=%కోడ్ స్కానర్లను ఏర్పాటు చేయించారు. వీటిని ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య ఆవిష్కరించారు.

# 'నేతన్న భరోసా'కు రూ.48.80 కోట్లు. రూ. లక్ష వరకు రుణమాఫీ మంత్రి తుమ్మల



**హైదరాబాద్, నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

నేతన్న భరోసా పథకం కింద నేతన్నలకు రూ.18వేలు, అనుబంధ కార్మికులకు రూ.6వేల చొప్పున రెండు విడతల్లో అందజేస్తాం. ఈ పథకానికి ఈ ఏడాది రూ.48.80 కోట్లు కేటాయించనున్నాం. ఈ పథకం ద్వారా చేనేత కార్మికుల రుణమాఫీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు లక్ష రూపాయల వరకు రుణాలు బాకీ ఉన్న 6,780 మంది చేనేత కార్మికులకు మా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయనుంది చేనేత – జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# కాల్ గెట్ పేరుతో నకిలీ టూత్ పేస్టులు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

ఇప్పటిదాకా కల్తీ పాలు, అల్లం పేస్టులు, ఆయిల్ ప్యాకెట్లు బయటపడగా తాజాగా నకిలీ టూత్ పేస్టులు కలకలం రేపుతున్నాయి. గుజరాత్లోని కచ్ జిల్లాలో Colgate పేరుతో రెడీ చేసిన ఫేక్ టూత్ పేస్ట్ బాక్సులు భారీగా బయటపడ్డాయి. చిత్రోడ్ ప్రాంతంలో పోలీసులు దాడులు చేసి వీటిని పట్టుకున్నారు. సుమారు రూ.9.43 లక్షల విలువైన సరకును స్వాధీనం చేసుకున్నారు. దీని సప్లై చైన్ తెలుసుకునేందుకు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు.

# ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి.




మహబుబాబాద్ జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 11 కొత్తగూడ మండలం ఎంచగూడెంలో విషాదం చోటుచేసుకుంది. దసరా పండగ గ్రామానికి చెందిన ఇటికాల నర్సయ్య స్వాతి దంపతుల కుమారుడు రితిక్, నర్సయ్య సోదరి అనిత శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్ అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. కుటుంబ సభ్యులు అందరు వారి బంధువులు చనిపోవడంతో వేరే గ్రామానికి వెళ్లారు. వీరు ఇద్దరు ఇంటివద్ద ఉన్నారు. ఇంటి పక్కనేఉన్న వ్యవసాయ బావి వద్ద బహిర్భూమి కి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. బావి వద్ద చెప్పులు బట్టలు ఉండడంతో గ్రామస్తులు వెతకడంతో ఇటికాల రితిక్ అనే బాలుడి మృతదేహం లభ్యమైంది. సంఘటన స్థలానికి చేరుకున్న కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి గ్రామస్తుల సహాయంతో మరో బాలుడు జతిన్ మృతదేహం కూడా లభ్యమైంది. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

# అమెరికాలో కాల్పులు

వాషింగ్టన్ : గన్ కల్చర్ అమెరికాను వణికిస్తోంది. మిసిసిప్పీ రాష్ట్రంలోని ఓ పాఠశాల సమీపంలో ఓ దుండగుడు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. 12మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వెల్లడించిన సమాచారం ప్రకారం.. శుక్రవారం రాత్రి మిస్సిస్సిప్పి రాష్ట్రం లేలాండ్ నగరంలో అర్ధరాత్రి ఫుట్‌బాల్ ఆట ముగిసిన తర్వాత ఓ వ్యక్తి విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో నలుగురు మరణించారు. మరో 12 మంది గాయపడ్డారని ప్రముఖ వార్త సంస్థ బిబిసి నివేదించింది. శుక్రవారం రాత్రి రద్దీగా ఉండే సమయంలో లేలాండ్ ప్రధాన వీధిలో కాల్పులు జరిగాయని నగర మేయర్ మేయర్ జాన్ లీ తెలిపారు. ఈ కాల్పుల ఘటనకు ముందు ఓ స్కూల్ సమీపంలో పాఠశాలల పూర్వ విద్యార్థులను స్వాగతించే వార్షిక అమెరికన్ సంప్రదాయ ఫుట్‌బాల్, ఇతర కమ్యూనిటీ ఈవెంట్‌లు జరిగాయి. ఈ ఈవెంట్‌లో 18 ఏళ్ల యువకుడు కాల్పులకు తెగబడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. అధికారులు దర్యాప్తును కొనసాగిస్తున్నారనీ, నిందితుల్ని గుర్తించేందుకు ప్రత్యక్ష సాక్షులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధి లో భాగంగా రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయం వరకు పల్లకి సేవలో ఊరేగింపుగా తీసుకువచ్చిన ఆలయ అధికారులు, అర్చకులు

**పాల్గొన్న వేములవాడ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రాజన్న నివాస్ న్యూస్ అక్టోబర్ 11వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభం. నిత్యాన్నదాన సత్రం పై అంతస్తులో నేటి నుండి నిత్య కళ్యాణ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో కోడెమొక్కును ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అనంతరం భీమేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు



# 200 రూపాయల కోసమ రెండు హత్యలు

**ఇద్దరు నిందితుల్లో కే.మనోజ్ 19 ఏళ్లకే 12 కేసులు..మధిర సాయి 20 ఏళ్లకే మూడు కేసులు,**
**ఇందులో వృద్ధురాలి పై అత్యాచారం కేసు**
**నేరస్తులు కాదు వారు నరరూప రాక్షసులు.. మనుషులు కాదు వారు మానవ మృగాలు**
**నెల్లూరు సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం జరిగిన రెండు హత్యలు దర్యాప్తులో విస్తుపోయే నిజాలు**
**డబల్ మర్డర్ కేసులో నిందితులు ఇద్దరూ కరుడుగట్టిన నేరస్తులు,వేటాడే మానవ మృగాలు**
**అసలు ఇలాంటి ఈ సమాజం లో ఎంత ప్రమాదకారులో ఈ డబుల్ మర్డర్ జరిగిన విధానం చూస్తే అర్దం అవుతుంది**

**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

మృతుడు శివని 500 అడిగారు,లేదు అనడం తో 200 అయినా ఇవ్వాలని బెదిరించారు..లేదు అనడం తో కర్రలు,కత్తులు,రాళ్లతో కొట్టి కొట్టి తరిమారు,తప్పించుకుందామని పరిగెత్తినా వదలలేదు,ఈ లోపు మరో మృతుడు పోలయ్య అటు వెళుతూ ఇదేంటని నేరస్తులను ప్రశ్నించాడు అంతే పోలయ్య ను డబ్బులు అడిగారు లేదని చెప్పడం తో పోలయ్య ను కూడా శివ మాదిరే కత్తులతో పొడిచి,రాళ్లతో తల పగల గొట్టి ఊపిరి వుండగానే సుమారు 100 నుండి 200 మీటర్లు రోడ్డు పై ఈడ్చుకొని వచ్చి జాఫర్ కాలువ లో పడేసారు

నగరం లోనే కాదు నగర శివారుల్లో పోలీసులు గస్తీ కాసి ఇలాంటి గంజాయి బ్యాచ్,మానవ మృగాల పని పట్టుకుంటే గుంటూరు,విజయ వాడల్లో బ్లేడ్ బ్యాచ్ ల్లాగా నెల్లూరు కూడా ఇలాంటి నేరస్థులు అడ్డాగా మారిపోతుంది

గంటల్లో నే నేరస్తులను పట్టుకున్న పోలీసులు

పోలీసులు నేరం జరిగాక నేరస్తులను పట్టుకుంటున్నారు సరే నేరాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలి

నెల్లూరు నగరం లో సీసీ కెమెరాలు నిర్వహణ పై మరోసారి విమర్శలు వస్తున్నాయి.. సిసి కెమెరాలు అనేవి నేరాలు అరికట్టడం లో కీలక పాత్ర పోషిస్తాయి అలాంటిది జిల్లా వ్యాప్తంగా సీసీ కెమెరాలు అనేవి ఉండాల్సిన స్థాయిలో లేవు

ఇప్పటికే నెల్లూరు లో జరిగిన జరుగుతున్న హత్యలు తలచుకుంటేనే సామాన్య ప్రజలు వణికి పోయే పరిస్థితి వుంది,పోలీసులు ప్రజల్లో శాంతి భద్రతలు కల్పించాలి

ఓ పోలీసులు వైపు పెద్ద రౌడీ షీటర్లను జైలుకు పంపిస్తూ,కౌన్సిలింగ్ ఇస్తూ వున్నా చోటా పోకిరీలు మాత్రం చెలరేగి పోతున్నారు

నెల్లూరు లో బైక్ సైలెన్సర్ లు మార్చి భయంకరంగా సౌండ్ వచ్చేలా సైలెన్సర్లు బిగించి రాక్షాస ఆనందం పొందుతున్న పోకిరీలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలి

ఆటోల్లో పెద్ద పెద్ద సౌండ్ లతో స్పీకర్లు ఏర్పాటు చేసి అడ్డ సిద్ధంగా ఆటోలు నడుపుతూ నగరం లో పెట్రేగి పోతున్నారు, పోలీసులు వీరిపై నిఘా పెట్టాలి

మద్యం మత్తులో ఉన్న ఇద్దరు కసాయిలు.. దారిన వెళ్లే వారిని అటకాయించారు. రూ.500 ఇవ్వాలని కోరారు. లేవని చెబితే రూ.200 అయినా ఇవ్వాలని పట్టుబట్టారు. అవీ లేవనడంతో ఆగ్రహంతో రెచ్చిపోయారు. ఆ కిరాతకుల దెబ్బకు చెల్లాచెదురుగా పరుగులు తీయగా.. ఒకరిని దొరకపుచ్చుకుని ఘోరంగా హత్య చేశారు. ఆ దారుణాన్ని చూసిన మరో వ్యక్తి ప్రాణాలనూ గాలిలో కలిపేశారు. శవాలు కూడా కనిపించకుండా కాలువలో పడేసి పరారయ్యారు. నెల్లూరు నగరంలో.. సినీ ఫక్కీలో జరిగిన ఈ దారుణ ఉదంతంలోని నిందితులను పోలీసులు గంటల వ్యవధిలోనే పట్టుకున్నారు.



అలా వెలుగులోకి...

నగరంలోని తిక్కన పార్కు వద్ద జాఫర్ సాహెబ్ కాలువలో రెండు మృతదేహాలను స్థానికులు మంగళవారం గుర్తించారు. ఆ సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాలను వెలికి తీయించి.. దర్యాప్తు చేపట్టారు. కత్తులు, బండరాళ్లతో హత్య చేసి.. కాలువలో పడేసినట్లు నిర్ధారణకు వచ్చారు. హతుల్లో ఒకరు స్థానికంగా గుడారంలో ఉండే పోలయ్యగా, మరొకరు కడపకు చెందిన శివగా గుర్తించారు.

అటకాయించి మరీ..

శివ కొంత కాలంగా నెల్లూరులో ఉంటూ.. క్యాటరింగ్ పనులకు వెళుతున్నారు. ఇతడికి మద్యం వ్యసనం ఉంది. తాగి పెన్నానదిలో నిద్రపోతుంటారు. సోమవారం రాత్రి శివతో పాటు నలుగురు స్నేహితులు పెన్నా వారధి వద్దకు వెళుతుండగా.. అక్కడే ఉన్న పాత నేరస్థులు సాయి శంకర్, మనోజ్ అడ్డుకున్నారు. డబ్బులు ఇవ్వాలని, లేదంటే చంపేస్తామని బెదిరించారు. ఆ క్రమంలో వారి మధ్య గొడవ జరిగింది. స్నేహితులు నలుగురు పరారవగా–శివపై పాత నేరస్థులు దాడికి పాల్పడ్డారు. ఆగ్రహంతో కత్తులు, రాళ్లతో విచక్షణా రహితంగా కొట్టారు. ఆ సమయంలో అటుగా వెళుతున్న పోలయ్య చూసి ప్రశ్నించగా.. నగదు ఇవ్వాలని అతడిని కూడా బెదిరించారు. లేవని చెప్పడంతో అతడిపైనా దాడికి తెగబడ్డారు.

కొన ఊపిరితో ఉండగానే...

కొన ఊపిరితో ఉండగానే శివ, పోలయ్యను జాఫర్ సాహెబ్ కాలువలో పడేశారు. అనంతరం అక్కడి నుంచి నిందితులు పరారయ్యారు. మనోజ్పై ముత్తుకూరు పీఎస్లో వృద్ధురాలిపై అత్యాచారయత్నం కేసు ఉంది. శివతో పాటు వెళ్లిన నలుగురిని పోలీసులు గుర్తించారు. వారి ద్వారా హత్యకు పాల్పడిన నిందితులను కనుగొన్నారు. నిందితుల్లో మనోజ్ పై ముత్తుకూరు పోలీసు స్టేషన్లో 12 కేసులు ఉండగా.. సాయిశంకర్పై సంతపేట, చిన్నబజారు, వేదాయపాళెం పోలీసు స్టేషన్లలో మూడు కేసులు ఉండటం గమనార్హం.

# జూబ్లీహిల్స్‌లో బీజేపీకి ఎదురుదెబ్బ కీలక నేత రాజీనామా

**పార్టీకి రాజీనామా చేసిన మాజీ జాయింట్ కన్వీనర్ చెర్క మహేశ్**
**రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందని తీవ్ర ఆరోపణ**
**బీసీ రిజర్వేషన్ల విషయంలో రెండు పార్టీలు ప్రజలను వంచించాయని విమర్శ**
**దివంగత నేత మాగంటి గోపినాథ్ కుటుంబానికి అండగా ఉంటానని ప్రకటన**
**ఇకపై ఏ జాతీయ పార్టీలోనూ కొనసాగలేనని స్పష్టీకరణ**

**హైదరాబాద్ నివాస్ నివాస్ అక్టోబర్ 11**

తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం నడుస్తోందని, రెండు పార్టీలు కలిసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీకి ఓ కీలక నేత రాజీనామా చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ మాజీ జాయింట్ కన్వీనర్ చెర్క మహేశ్, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం కమలదళంలో కలకలం రేపింది. ఈ మేరకు తన రాజీనామా లేఖను టీబీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావుకు పంపించారు. సీఎం రేవంత్ రెడ్డితో బీజేపీ నాయకత్వం కుమ్మక్కై అవకాశవాద రాజకీయాలు చేస్తోందని చెర్క మహేశ్ తన లేఖలో తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "దేశంలో శత్రువులుగా ఉండే కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణలో మాత్రం కలిసిపోయాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో సామాజిక న్యాయం చేయడంలో రెండు పార్టీలూ విఫలమయ్యాయి" అని ఆయన విమర్శించారు. రైతులు, యువత, మహిళలు, బీసీ వర్గాలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా బీజేపీ ప్రభుత్వం తరపున గొంతు విప్పడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రయోజనాలను, ప్రజల ఆత్మగౌరవాన్ని బీజేపీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని మహేశ్ ఆరోపించారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై అసెంబ్లీలో గానీ, పార్లమెంట్‌లో గానీ బీజేపీ నేతలు ఏనాడూ ప్రశ్నించిన దాఖలాలు లేవని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పార్టీలో కొనసాగడం తనకు ఇష్టం లేదని స్పష్టం చేశారు. ఇకపై తన రాజకీయ ప్రయాణం





గురించి వివరిస్తూ, దివంగత నేత మాగంటి గోపినాథ్ కుటుంబానికి అండగా నిలవడమే తన బాధ్యత అని మహేశ్ తెలిపారు. ఈ కష్టకాలంలో ఆయన అర్ధాంగి సునీత మాగంటికి పూర్తి మద్దతుగా ఉంటానని ప్రకటించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం ఇకపై ఏ జాతీయ పార్టీలోనూ కొనసాగలేనని తేల్చిచెప్పారు. తనకు ఇన్నాళ్లూ అవకాశం కల్పించినందుకు బీజేపీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# శుక్రవారం అర్ధరాత్రి తీర్పు కాపీ విడుదల 50 శాతంతో ఓకే

**స్థానిక' పోరుపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు సూచన**
**సర్కార్ ఉత్తర్వులు సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధం**
**మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించడానికి వీలులేదు**
**పూర్తి స్థాయిలో మెరిట్స్‌లోకి ఇప్పుడే వెళ్లడం లేదన్న న్యాయస్థానం**
**పెంచిన 17% సీట్లను ఓపెన్ కేటగిరీగా పేర్కొని ఎన్నికలు నిర్వహించుకోవచ్చని సూచన**

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11 బీసీ రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9ని హైకోర్టు సీజే ధర్మాసనం నిలిపివేసింది. దీంతో పాటు మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్, గ్రామ పంచాయతీ ఎన్నికలు సంబంధించి పంచాయతీ రాజ్ చట్టం–2018లో రిజర్వేషన్లను మారుస్తూ సెప్టెంబర్ 26న జారీ చేసిన జీవో నంబర్ 41, 42పై కూడా స్టే విధించింది. ప్రస్తుతానికి తాము పూర్తిస్థాయిలో మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని తెలిపింది. వికాస్ కిషన్‌రావ్ గవాలీ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు 50 శాతానికి మించవద్దని నిర్దేశించిందని, దీన్ని




పాటించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వ్యాఖ్యానించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవోలను ఈ కోర్టు నిలిపివేసినందున, రాష్ట్ర ఎన్నికల సంఘం పెంచిన 17 శాతం సీట్లను ఓపెన్ కేటగిరీ సీట్లుగా నోటిఫై చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించవచ్చని తేల్చిచెప్పింది. ఈ మేరకు శుక్రవారం అర్ధరాత్రి తీర్పు కాపీని విడుదల చేసింది.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరికీ ఈఎస్ఐ అమలు చేయాలి : సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్. డిమాండ్



నివాస్ న్యూస్ కొత్తగూడెం

స్కిల్డ్ పేమెంట్ తీసుకుంటు వివిధ డిపార్ట్ మెంట్ లలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ వర్తింపు చేసి న్యాయం చేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కు జీతం తో సంబంధం లేకుండా ఈ ఎస్ ఐ అమలుకు చర్యలు తీసుకోవాలని శనివారం సివిల్ జెనరల్ మేనేజర్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా రమేష్ రమేష్ మాట్లాడుతూ ఈ ఎస్ ఐ అమలు కోసం సిఐటియు, మరియు వివిధ కార్మిక సంఘాల నేతృత్వంలో జరిగిన పోరాటం వల్ల ఈఎస్ఐ సౌకర్యం సాధించుకోగలిగా మని భూక్య రమేష్ అన్నారు. వివిధ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు జీతంతో సంబంధం లేకుండా ఈఎస్ఐ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పదిమంది లోపు ఉన్న కాంట్రాక్టు కార్మికులతో పని చేయిస్తున్న కాంట్రాక్టర్ లకు అర్హత లేదని నిబంధనలను తొలగించాలనీ ఆయన కోరారు. ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకు ఇటువంటి ఆటంకపరమైన నిబంధనలు చేర్చడం వల్ల కాంట్రాక్టు కార్మికులు అనేక సమస్యలకు లోనవుతారని ఆవేదన వ్యక్తం చేశారు సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం లాభాలు తెచ్చిపెడుతున్న అభివృద్ధిలో భాగంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికుల శ్రమ దాగుందన్నారు వారి శ్రమను గుర్తించి జీతంతో సంబంధం లేకుండా స్కిల్డ్ ,అన్ స్కిల్డ్ , సెమి స్కిల్డ్ ఆధారంగా వేతనాలు తీసుకుంటున్న వారందరికీ ఈఎస్ఐ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సూరం లెనిన్, వెంకటేష్ పాల్గొన్నారు.

## హైలెవెల్.బ్రిడ్జిలకి.మోక్షమెప్పుడో ప్రతి వర్షాకాలంలో మూడు గ్రామాల ప్రజలకు కష్టాలు.

సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా. ఉట్కూరు మండలం.. వర్షాకాలం వచ్చిందంటే చాలు మండల పరిధిలోని పులిమామిడి,బిజ్వార్, అవసలోనిపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ గ్రామాల మధ్య గల రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిలకు మోక్షం ఎప్పుడు కలుగుతుందోనని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు.వర్షాకాలం వచ్చిందంటే చాలు భారీ వర్షాలకు పులిమామిడి చెరువు కట్ట మలుపు దగ్గర అదేవిధంగా బిజ్వార్,అవుసలోనిపల్లి గ్రామాల మధ్య వాగుపై నీరు ఉధృతంగా ప్రవహిస్తూ వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తుందని తెలిపారు.ఎప్పుడో నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జిలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని ప్రస్తుతం ఆ బ్రిడ్జిలపై నీరు ప్రవహిస్తుండడంతో రహదారి గుంతలమయం కావడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఈ రహదారిపై ద్విచక్ర వాహనాలు మొదలు ఆటోలు,కార్లు,ట్రాక్టర్లలతో పాటు వివిధ రకాల భారీ వాహనాలపై ఈ మూడు గ్రామాలతో పాటు మగ్ధంపూర్,ఊట్కూర్,పెద్ద జట్రం,పాత పల్లి,ధన్వాడ గ్రామాలకు ప్రజలు ప్రయాణిస్తుంటారని, ప్రయాణికులకు మాత్రం ప్రయాణం ప్రాణ సంకటంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు వీటిపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించి ప్రయాణికుల ఇక్కట్లు తొలగించాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

## జాబ్‌చార్ట్ ప్రకారమే విధులు

తెనాలి : గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని రాష్ట్ర జేఏసీ చైర్మన్ జి.జోసెఫ్ కిషోర్ అన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభను శనివారం స్థానిక ఓ హోటల్లో జేఏసీ రాష్ట్ర సమన్వయకర్త బి.సతీష్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. జోసఫ్ కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షా ముప్పై నాలుగు వేలమంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ అర్హతతో ఉద్యోగాలు కల్పించిన వారికి జూనియర్ అసిస్టెంట్ స్కేల్ ఇవ్వాల్సి ఉండగా, రికార్డ్ అసిస్టెంట్ స్కేల్‌తో సరిపెట్టారన్నారు. వ్యత్యాసాన్ని గమనించి ఆరేళ్ల సర్వీసును పరిగణనలోకి తీసుకొని సీనియర్ అసిస్టెంట్ స్కేల్ వర్తింపచేయాలని కోరారు. ఉద్యోగుల బదిలీలకు ఐదేళ్ల నిబంధనను కచ్చితంగా పాటిస్తున్న ప్రభుత్వం, ఆరేళ్లు పూర్తయినా ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ ఎందుకు వర్తింప చేయటంలేదని ప్రశ్నించారు.

## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మైత్రి యాదయ్య, సాయిల్ యాదవ్

కాంగ్రెస్ బలోపేతానికి నూతన శక్తి మంత్రి వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి.రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి , మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో, ప్రముఖ నాయకులు మైత్రి యాదయ్య సాయిల్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీజీఎంఎఫ్ సి చైర్మన్ ఒబేదుల్ల కోత్వాల్ , మూడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ మక్తల్ ఖండం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మక్తల్ మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ మక్తల్ ఖండం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో దాదాపు 500 మంది స్వయంసేవకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు మాత్రమే వ్యతిరేకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల స్వయం సేవకులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ అయినా పెన్షనర్స్ కు రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే నగదు రూపంలో చెల్లించాలి.

పెన్షనర్స్. సంగం అధ్యక్షులు బి.గోపాలం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు బి. గోపాలం అధ్యక్షతన ఈనెల11 న రెండవ శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మక్తల్ లో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు బి. గోపాలం మాట్లాడుతూ, గత ,2 సంవత్సరాల నుండి రిటైర్మెంట్ అయినా పెన్షనర్స్ కు రావలసిన బెనిఫిట్స్ వెంటనే నగదు రూపంలో చెల్లించాలని, రిటైర్డ్ అయిన పెన్షనర్స్ చాలా అప్పులు చేసి ,వడ్డీ చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రభుత్వము వెంటనే గ్రహించి వారికి రావలసిన బెనిఫిట్స్ చెల్లించాలని , అలాగే ఐదు డిఏలను,కొత్త పిఆర్సీ పి దీపావళి కానుకగా వెంటనే నగదు రూపములో చెల్లించాలని, రిటైర్డ్ అయినాఎంప్లాయిస్ కు కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఉచిత వైద్యం అందించాలని,, పెన్షనర్స్ దాచుకున్న డబ్బులను రిటైర్మెంట్ తర్వాత చెల్లించకుండా ప్రభుత్వము చాలా ఇబ్బందుల పాలు చేస్తుందని, ఇది చాలా సహించరాన్ని అన్యాయమని బి.గోపాలం తెలిపారు. మక్తల్ పెన్షనర్స్ సంగం ఈ నెలలో జన్మించిన 84 సంవత్సరాల జనార్ధన్ సార్ ను సంగం అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం , భాస్కర్, రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి సూర్యప్రకాష్, కోశాధికారి సిద్ధి లింగయ్య శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు. అలాగే నూతనంగా ఎన్నుకోబడిన మహిళ ప్రతినిధులను అరుణ, సుజాత, విద్యావతి, నర్వ పెన్షన్ సంఘం అధ్యక్షుడిగా బి. సంజన, ప్రధాన కార్యదర్శిగా నారాయణరెడ్డి, కోశాధికారిగా ఎస్ ఎస్ రాములు, ఉపాధ్యక్షురాలుగా ప్రసన్న కుమారిని ఏకగ్రీవంగా ఎన్నుకొని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి. భాస్కర్, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శిసూర్య ప్రకాష్, సిద్ధి లింగయ్య, తులసప్ప, నారాయణరెడ్డి, దేవేంద్రప్ప ,సురేందర్, రాములు, తిప్పన్న, జగదీష్, మల్లికార్జున్, సయ్యద్ మౌలానా, అశోక్, సత్యనారాయణ ,దేవేంద్రప్ప, అరుణ ,నర్సయ్య, సుజాత నర్సమ్మ ,100 మంది సభ్యులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## సిఐ విశ్వేశ్వర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన నమిండ్ల చిన్న స్వామి.





వరంగల్ జిల్లా గీసుకొండ అక్టోబర్ 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:- వరంగల్ జిల్లా గీసుకొండ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా విశ్వేశ్వర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన వరంగల్ జిల్లా ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు. నమిండ్ల చిన్నస్వామి,తనతో 15వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ,జన్ను నరసయ్య, వర్కింగ్ జర్నలిస్ట్ ట్రైబల్ తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ కళ్యాణి నాయక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో,శాంతి భద్రతలను పరిరక్షించడంలో పారదర్శత కల్గి ఉంటానని తమతో సహకరించాలని, కోరారు.

## 12న హైదరాబాద్ లో లంబాడి జెపసి సదస్సు, భవిష్యత్తు కార్యక్రమం రూపకల్పన.

హనుమకొండ జిల్లా అక్టోబర్ 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:- ఈ రోజు హన్మకొండలో హెూటల్ కాకతీయలో ఎల్.జేఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జైసింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ లంబాడి జాతి ఒక పెను సవాల్ ను ఎదుర్కొంటున్నది, గట్టెక్కించాల్సిన బాధ్యత ప్రతి లంబాడి బిడ్డ పైన ఉంది. దానికిగాను రాజకీయాలకు అతీతమైన ఒక బలమైన లంబాడీ ప్రజా ఉద్యమం అవసరం. రాబోయే తరాల కోసం, మన బిడ్డల భవిష్యత్తు కోసం ఒక శాశ్వత పరిష్కారాన్ని చూపించవలసిన అవసరం ఉంది. అందుకోసమే ఈ నెల 12 న తేదీ(ఆదివారం) రోజున ఉదయం 11 గంటల నుండి బిసి భవన్ కోటి హైదరాబాద్‌లిలో లంబాడీల అస్తిత్వం, ఐక్యత, ఎస్టీ రిజర్వేషన్స్ అనే అంశం పై ఎల్. జెఏసి (లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నాము. కావున విద్యావంతులు, మేధావులు, వివిధ లంబాడి సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామిక వాదులు, రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల ఎల్.జెఏసి నాయకులు హాజరై తమ నిర్మాణాత్మకమైన సూచనలు, విలువైన సలహాలు లంబాడి జాతికి అందించి ఒక శాశ్వత పరిష్కారంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎల్ జేఏసీ సమన్వయకర్తలు



జైసింగ్ రాథోడ్, జాటోత్ కిషన్ నాయక్, మాట్లాడినారు మరియు ఎల్. జేఏసీ నాయకులు భానోత్ నవీన్ నాయక్, భూక్య మోతిలాల్ నాయక్, లావుడియా రాజు నాయక్,అజ్మీర వెంకట్ నాయక్, నువ్వునావత్ జవహర్లాల్ నాయక్, లకావత్ కరుణాకర్ నాయక్, పోరిక ఉదయ్ సింగ్, పోరిక ఈశ్వర్ సింగ్ నాయక్, పోరిక గులాబ్ సింగ్, సుధాకర్ నాయక్, లావుడియా శ్రీను నాయక్, భూక్య రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రజిత అచ్చులాల్ కుమారుడు దీక్షిత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ రవినాథ్ లక్ష్మణ్ నాయక్ అచ్చులాల్ రాజన్న





మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 11 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మహబూబాబాద్ జిల్లా ఈరోజు రజిత అచ్చులాల్ ముద్దుల కుమారుడు దీక్షిత్, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, పోరిక వనిత రవినాథ్, ధరణి, ధన్ రాజ్ నాథ్, మౌనిక మురళి నాయక్, మనసా రవి, రాధిక బాలు నాయక్, సునీత లక్ష్మణ్ నాయక్, రజిత అచ్చులాల్, అనిత రాజన్న , మొదలైన వారు ప్రత్యక్షంగా పరవశంగా దీక్షిత్ కుమార్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దేవుని ఆశీస్సులు మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటూ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించిన రజిత అచ్చులాల్, సునీత లక్ష్మణ్ నాయక్, అనిత రాజన్న మరియు బంధుమిత్రులు

## నారా భువనేశ్వరికి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డ్-2025

ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (IOD) సంస్థ ప్రకటన

ప్రజాసేవ, సామాజిక ప్రభావం చూపడంపై ప్రతిష్టాత్మక అవార్డు ప్రకటించిన ఐఓడీ

అమరావతి, నివాస్ న్యూస్ అక్టోబరు 11 ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని అత్యంత ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (IOD) ఆమెను విశిష్ట వ్యక్తిగా పేర్కొంటూ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025కు ఎంపిక చేసింది. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును ఆమెకు అందించనున్నారు. లండన్ లోని గ్లోబల్ కన్వెన్షన్ లో నవంబరు 4 తేదీన జరిగే కార్యక్రమంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నుంచి భువనేశ్వరి ఈ అవార్డును అందుకోనున్నారు. సామాజిక సాధికారితకు పాటుపడుతున్న వ్యక్తిగా అమెను ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. గతంలో ఈ అవార్డు దక్కించుకున్న వారిలో భారత మాజీ ఉపరాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో చైర్మన్ గోపీచంద్, ఆదిత్య బిర్లా సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఇనీషియేటివ్స్ చైర్ పర్సన్ రాజశ్రీ బిర్లా, సన్ ఫార్మా ఎండీ దిలీప్ సంఘ్వీ,




దుబాయ్ ఎలక్ట్రిసిటీ-వాటర్ అథారిటీ ఎండీ సయీద్ మహ్మద్, హీరో ఎంటర్ ప్రైజెస్, గోయెంకా గ్రూప్ సంస్థల చైర్మన్ సంజీవ్ గోయెంకా వంటి దిగ్గజ వ్యక్తులు ఈ ప్రతిష్టాత్మక అవార్డు ను తీసుకున్నారు. ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరికి అవార్డు రావటంపై ఎన్టీఆర్ ట్రస్ట్ ఉద్యోగులు, అభిమానులు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో శుక్రవారం ఆమెను సన్మానించి, శుభాకాంక్షలు తెలియచేశారు.

# మహాసంగ్రామంలో మహానాయకుడు

## జూబ్లీహిల్స్ బరిలో డాక్టర్ మురళీకృష్ణ!

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ అక్టోబర్ 11:**

"సమాజ మేలుకొలుపు దిశగా నూతన ఉదయం – తెలంగాణ రాజకీయాల్లో నైతికతా విశ్వరూపం!"

రాజకీయ మహాసంగ్రామం ఆరంభమైంది!
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థిగా
డాక్టర్ మురళీకృష్ణ అడుగుపెట్టడం
ఇది కేవలం ఒక పోటీ కాదు,
ఇది సమాజ మేల్కొలుపు యజ్ఞం,
ఇది ప్రజాస్వామ్య పునర్జన్మ,
ఇది తెలంగాణ రాజకీయాల్లో నైతికతకు నూతన నిర్వచనం!
"సత్యం సవ్వడిగా, ప్రజా చైతన్యం పావనంగా!"
ఈ ధ్వని ఇప్పుడు జూబ్లీహిల్స్ వీధులనుంచి తెలంగాణ దాకా ప్రతిధ్వనిస్తోంది.
మహాసంగ్రామంలో మురళీకృష్ణ విశ్వరూపం!
ప్రస్తుత రాజకీయాల్లో "విజయం" అనే పదానికి కొత్త అర్థం ఇచ్చే
యాత్ర మొదలైంది.
పదవి కోసం కాదు – పునరుజ్జీవం కోసం,
అధికార కోసం కాదు – ఆత్మగౌరవం కోసం.
తెలంగాణ ఉద్యమ వేళల్లో వీధుల్లో నినదించిన స్వరమే ఇప్పుడు ప్రజల
మనసుల్లో మళ్లీ మేల్కొంటోంది.
ఆ స్వరమే ఇప్పుడు ఒక ప్రజా శంఖం,
ఒక నైతిక విప్లవం,
ఒక ప్రజాస్వామ్య పునరుజ్జీవనం.
"పదివేలమందికి ప్రాణమిచ్చినవాడే నాయకుడు,
పదిమందినైనా మేలుకొలిపినవాడే మహానాయకుడు!"
ఈ నినాదమే ఇప్పుడు జూబ్లీహిల్స్ యుద్ధరంగంలో గర్జిస్తోంది.
"తెలంగాణ ఆత్మను మేల్కొలిపే స్వరం – మురళీకృష్ణ!"
ఆయన ప్రవేశం కేవలం రాజకీయ బరిలోకి కాదు ం
ప్రజల హృదయాల్లోకి.
"తెలంగాణ నిరుద్యోగుల సమితి" స్థాపించి వేలాది యువతకు దిశా
నిర్దేశం చేసిన ఆయన,
ఇప్పుడు అదే మార్గదర్శకతను ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అర్పిస్తున్నారు.
"నిద్రలో ఉన్న సమాజం మేల్కొలుపు ధ్యేయం,
మౌనంగా ఉన్న మనసుల్లో మార్పు జ్యోతి!"
ఆయన మాటల్లో ధైర్యం ఉంది,
ఆలోచనల్లో న్యాయం ఉంది,
చర్యల్లో చైతన్యం ఉంది.
"ప్రజలలో చైతన్యం – రాజకీయాల్లో నైతికత"
మురళీకృష్ణ బరిలోకి దిగడం అంటే
ప్రజల్లో చైతన్యం జ్వలించటం,
రాజకీయాల్లో నైతికత పునర్జన్మించడం.
"ప్రజలతోనే నేను, ప్రజలకోసమే నేను" ం
అని ఆయన పలికిన మాట,
ఇప్పుడు జూబ్లీహిల్స్ ప్రజల గుండెల్లో దీప్తిమంతమైన నినాదంగా మారింది.
"నీతి నీరజం చల్లని పుష్పం, సేవే సత్యపథం" ం
ఈ వేమన భావాన్ని జీవన వ్రతంగా మార్చుకున్నది డాక్టర్ మురళీకృష్ణ.
రాజకీయ మహాసంగ్రామంలో నూతన నిర్వచనం!
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో ప్రారంభమైన ఈ మహాసంగ్రామం ం
తెలంగాణ రాజకీయాలకు కొత్త పునాది వేస్తోంది.
ఇది కేవలం ఓటు యుద్ధం కాదు,
ఇది విలువల యుద్ధం,
వాస్తవాల విజయరథం,
వెలుగుల మార్పు ప్రస్థానం.
"సత్యం నిలుస్తుంది, స్వార్థం నశిస్తుంది – సమాజం మేల్కొలుస్తుంది!"
"యావత్ సమాజానికి ఉరుతలదించే స్ఫూర్తి!"
డాక్టర్ మురళీకృష్ణ బరిలో అడుగుపెట్టడం అంటే,
నిస్వార్థ సేవకు సజీవ చిహ్నం నిలబెట్టడం.
ఆయన ప్రతి అడుగు ప్రజల గుండెల్లో ఆశ నింపుతుంది,
ప్రతి మాటలో మార్పు రగులుతుంది.
ఈ ఎన్నికలు తెలంగాణ ప్రజలకు కేవలం రాజకీయ పరీక్ష కాదు ం
ప్రజాస్వామ్యానికి విశ్వాస పరీక్ష.
"నిన్ను నీవు మేల్కొనగలిగితేనే సమాజం మేల్కొంటుంది!" ం



ఈ సత్యవాక్యం ఆయన ఆత్మలో నిత్యం ప్రతిధ్వనిస్తోంది.
"మహాసంగ్రామం ప్రారంభమైంది – నూతన తెలంగాణ దిశగా
యాత్ర మొదలైంది!"
జూబ్లీహిల్స్ బరిలో మురళీకృష్ణ పోటీ
ఒక సాధారణ ఎన్నిక కాదు,
ఒక మహాసంగ్రామం,
ఒక నైతిక విప్లవం,
ఒక ప్రజా పునరుజ్జీవన దిశా సంకేతం.
ఆయనతో తెలంగాణ ప్రజలు మళ్లీ ఆశపడుతున్నారు,
మళ్లీ మేల్కొంటున్నారు,
మళ్లీ మార్పు కోసం కదులుతున్నారు.
"సమాజం మేలుకొలుపు దిశగా నూతన ఉదయం!"
ఈ ఉదయం డాక్టర్ మురళీకృష్ణ పేరుతో ప్రారంభమవుతోంది.
మహాసంగ్రామం మొదలైంది... నైతికతా యాత్ర కొనసాగుతోంది...
ప్రజాస్వామ్య జ్వాల మరల రగిలింది!

# జిల్లా స్థాయి విజ్ఞాన నాటికల ఉత్సవం

## ఈ నెల 15న అన్ని యాజమాన్యాల పాఠశాలలకు అవకాశం

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజ్ఞాన నాటికల ఉత్సవ పోటీలు ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, గిరిజన, సాంఘిక సంక్షేమ, కార్పొరేట్ పాఠశాలలలో 8వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ సంవత్సరం విజ్ఞాన నాటిక ప్రధాన అంశం "మానవ సమాజాభివృద్ధికి శాస్త్ర సాంకేతికం"

ఉప అంశాలు:

1. సైన్సులో మహిళల పాత్ర
2. స్మార్ట్ వ్యవసాయం
3. డిజిటల్ భారతం..ప్రజాశక్తి
4. అందరికీ పరిశుభ్రత
5. పచ్చటి సాంకేతికాలు

ఆమె వివరాల ప్రకారం విజ్ఞాన నాటిక నిడివి 30 నిమిషాలకు మించరాదు. నాటికలో ఎనిమిది మంది విద్యార్థులు మాత్రమే రంగస్థలంపై పాల్గొనాలి.అదనంగా ఒక కథారచయిత, ఒక దర్శకుడు హాజరుకావచ్చని తెలిపారు.

నాటికకు సంబంధించిన వస్త్రాలు, రంగరంగుల అలంకరణలు, వేదిక అలంకరణలు మొదలైన బాధ్యతలు బృంద నాయకులు స్వయంగా చూసుకోవాలన్నారు.

నాటిక పాఠ్యరూపం (స్క్రిప్ట్) ప్రదర్శనకు ముందుగా నిర్వాహకులకు అందజేయాలి.

నాటిక ఏ భాషలోనైనా ప్రదర్శించవచ్చని పేర్కొన్నారు.

పాల్గొనదలచిన పాఠశాలలు తమ వివరాలను అక్టోబర్ 14వ తేదీ లోపు జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ ఏ. నాగరాజశేఖర్ గారికి (మొబైల్ నంబర్: 9849229350) తెలియజేయాలని సూచించారు.

పోటీలలో పాల్గొనే విద్యార్థులు అక్టోబర్ 15వ తేదీ ఉదయం 9 గంటలకల్లా పాత కొత్తగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనందఖనిలో గల జిల్లా విద్యా శిక్షణ కేంద్రం (డైట్) వద్ద హాజరుకావాలని చెప్పారు.

ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, న్యాయనిర్ణేతల తుది తీర్పును అందరూ గౌరవించాలని తెలిపారు.

ఈ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న బృందం అక్టోబర్ 17న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి విజ్ఞాన నాటికల ఉత్సవంలో జిల్లా తరఫున పాల్గొంటుందని తెలిపారు.

జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలు ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి పిలుపునిచ్చారు.

# 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత: ధన్వాడ ఇంచార్జ్ ఎస్సై సురేష్




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో బొలెరో వాహనంలో అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తుంటే ఎమ్నోన్ పల్లి గ్రామ శివారులో టాస్క్ ఫోర్స్ ధన్వాడ పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా నర్వ మండలంలో పలు గ్రామాల్లో పిడిఎస్ రైస్ సేకరించి కర్ణాటక తీసుకెళుతున్న బొలెరో డ్రైవర్ నరేందర్ S/o శాంతన్న, తిరుమలాయపల్లి గ్రామం, మదనాపురం. ఓనర్ బాలరాజు S/o నాగప్ప, శ్రీరామ్ నగర్ కాలనీ, మక్తల్ 15.60 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టుకొని డీటీ పంచనామా అనంతరం డ్రైవర్, ఓనర్ల లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ధన్వాడ ఇంచార్జ్ ఎస్సై సురేష్ తెలిపారు.

ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన రవాణా చేసిన ఇతరులకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

# నందగోకులం స్కూలు ప్రారంభించిన ఏపీ సీఎం




**నెల్లూరు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

నెల్లూరు జిల్లా ఈదగాలి గ్రామంలో విశ్వ సముద్ర గ్రూప్ ఆధ్వర్యంలో నిర్మించిన నందగోకులం లైఫ్ స్కూల్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు . అనంతరం విద్యార్థులతో కంప్యూటర్ ల్యాబ్ లో ముచ్చటించారు. తరగతి గదులను పరిశీలించారు.

# ఐపిఎస్ పూరన్ మృతిపై సిట్

చండీగఢ్ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హర్యానా అదనపు డీజీపీ వై పూరన్ కుమార్ ఆత్మహత్య కేసు విచారణకు ప్రత్యేక దర్యాప్తు బందం (సిట్)ను ఏర్పాటు చేస్తున్నట్టు చండీగఢ్ పోలీస్ చీఫ్ సాగర్ ప్రీత్ హుడా ప్రకటించారు. ఈ సిట్‌కు ఐజీ పుష్పేందర్ కుమార్ నేతృత్వం వహిస్తారని తెలిపారు. తన భర్త ఆత్మహత్యకు రాష్ట్ర డిజిపి శత్రుజీత్ సింగ్ కపూర్, రోహతక్ ఎస్‌పి నరేంద్ర బిజార్నియాలే కారణమని ఆరోపిస్తూ పూరన్ కుమార్ భార్య, ఐఎఎస్ అధికారి అన్మీత్ కుమార్ గురువారం ఫిర్యాదు చేయడంతో హర్యానా ప్రభుత్వం వారిపై ఎట్టకేలకు ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నమోదు చేసిన ఎఫ్ఐఆర్ అసంపూర్తి సమాచారంతో ఉందనీ, దానిని సరిదిద్దాలని పూరన్ కుమార్ భార్య అన్మీత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె చండీగఢ్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కన్వర్‌దీప్ కౌర్‌కు లేఖ రాశారు.

# సీఎం కాన్వాయ్‌లోకి మరో రెండు ఫార్చ్యూనర్లు



**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

**Home Department – Intelligence –** Sanction of Rs.88,00,000/- as Additional Funds towards purchase of two (02) Toyota Fortuner vehicles (Black colour) for the security box convoy of Hon'ble Chief Minister of Andhra Pradesh - Administrative Sanction – Accorded - Orders - Issued.

=================================================================

**HOME (BUDGET) DEPARTMENT**

**G.O.Rt.No.1586** **Dated: 10.10.2025**
**Read the Following:-**

1. G.O.Rt.No. 2259, Finance (DCM.I) Department, dated 28.07.2014.
2. From the Additional Director General of Police, Intelligence, Vijayawada, Andhra Pradesh, Rc. No.1512 / B1/2020-25, Dated: 07.07.2025.
3. G.O.Rt.No.1494, Home(Budget) Department, dated:18.09.2025.
4. G.O.Rt.No.2576, Finance(FMU-H&C) Department, dated:09.10.2025.

&&&&&&

**ORDER:**

In the G.O. 3rd read above, permission has been accorded for purchase of two (02) Toyota Fortuner vehicles (Black colour) through OEM (Original Equipment Manufacturer) for the security box convoy of Hon'ble Chief Minister of Andhra Pradesh in relaxation of ban orders issued vide G.O.Rt.No. 2259, Finance (DCM.I) Department, dated 28.07.2014.


**2.** In the circumstances stated by the Additional Director General of Police, Intelligence, Vijayawada, Andhra Pradesh in the reference 2nd read above and in pursuance of the Budget Release Order issued by the Finance (FMU-Home & Courts) Department in the reference 4th read above, Government hereby accord Administrative Sanction for an amount of **Rs.88,00,000/-** (Rupees eighty eight lakhs only) **as Additional Funds** towards purchase of two (02) Toyota Fortuner vehicles (Black colour) through OEM (Original Equipment Manufacturer) for the security box convoy of Hon'ble Chief Minister of Andhra Pradesh in relaxation of treasury control and quarterly regulation orders pending provision of funds by obtaining supplementary grants at an appropriate time during C.F.Y.2025-26 under the Head of Account: "4055-00-001-11-06-510/512 – Purchase of Motor Vehicles" for seamless operations during the official movements of the Hon'ble Chief Minister of Andhra Pradesh.

3. The Additional Director General of Police, Intelligence, Vijayawada, Andhra Pradesh shall take necessary action accordingly.

**P.T.O.**

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

సీఎం చంద్రబాబు కాన్వాయ్‌లో మరో రెండు వాహనాల కొనుగోలు కోసం రూ.88 లక్షలు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.



## అమరావతి మొత్తం 1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.




**అమరావతి నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం కేబినెట్ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టు, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హెూటళ్ల నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది

## బీసీ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం




**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్టడీ చేసిన ప్రభుత్వం సీనియర్ కౌన్సిల్‌తో సుప్రీంకోర్టులో వాదనలు వినిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం.

## 50 శాతం రిజర్వేషన్ దాటకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చు







**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

స్థానిక సంస్థల ఎన్నికలపై ఎన్నికల సంఘానికి సూచించిన తెలంగాణ హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో 9పై స్టే ఇటీవల విధించిన హైకోర్టు ఈ విషయంపై సమగ్ర తీర్పు కాపీని శుక్రవారం అర్థరాత్రి విడుదల చేసిన న్యాయస్థానం సుప్రీం కోర్టులో ఉన్న నిబంధనల ప్రకారం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఎన్నికలు నిర్వహించుకోవాలని ఎన్నికల సంఘానికి సూచనపెంచిన 17% రిజర్వేషన్లను ఓపెన్ కేటగిరీగాప్రకటిస్తూ రీనోటిఫైచేస్తే తమకుఎలాంటి అభ్యంతరం లేదన్న న్యాయమూర్తి ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోవాలని, ఎన్నికలు నిలిపివేయాలని తమ ఉద్దేశం కాదని, జీవో మార్పును మాత్రమే ప్రతిపాదిస్తున్నామని పేర్కొన్న తెలంగాణ హైకోర్టు.

## నాని విఎస్ /ఎస్ ఐ నేనేంటో చూపిస్తాఏం ఉరేస్తారా..?

**మచిలీపట్టణం ఎస్ ఐ.పై మాజీ మంత్రి, వైసీపీ నేత**



**మచిలీపట్నం నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

పేర్ని నాని చిందులు తొక్కారు. వైసీపీ మచిలీపట్నం నగర అధ్యక్షుడు మేకల సుబ్బన్నను ఎందుకు అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. మాట్లాడాలని పి ఎస్. కు పిలిచి అరెస్ట్ చేస్తారని అని ఫైర్ అయ్యారు. తానేంటో చూపిస్తానంటూ వార్నింగ్ ఇచ్చారు. దీనికి కూడా స్ట్రాంగ్గానే రిప్లై ఇచ్చారు. ఇదేం బాగులేదు సార్ అంటూనే... మహా అయితే ఏం చేస్తారు? .. ఉరేస్తారా అంటూ ఎస్ ఐ. ప్రశ్న.

## అమెరికాలోని టెన్నెస్సీలో భారీ పేలుడు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

మిలిటరీ యుద్ధసామగ్రి ప్లాంట్?లో పేలుడు ఘటన.. 19 మంది ఆచూకీ లభ్యం కాలేదన్న అధికారులు. పేలుడుకు స్పష్టమైన కారణాలు తెలియలేదన్న అధికారులు. ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేస్తున్న ఎఫ్‌బీఐ అధికారులు.

## భారతదేశంలో పలువురు చిన్నారుల మరణాలకు కారణమైన దగ్గు సిరప్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

అమెరికాకు రాలేదని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్(ఎఫ్‌డీఏ) ధృవీకరించింది. భారత్‌లో ఒక దగ్గు మందు కారణంగా పలువురు చిన్నారులు మరణించినట్లు వస్తున్న ఆరోపణల గురించి తమకు తెలిసిందని అమెరికా పేర్కొంది. ఈ ఉత్పత్తులు భారతదేశం నుండి మరే ఇతర దేశానికి ఎగుమతి కాలేదని ఎఫ్‌డీఏ పేర్కొంది.

## అల్లూరి జిల్లాలో అద్భుతం మానవ రూపంలో తియ్యదుంపలు



**అల్లూరి సీతారామరాజు జిల్లా నివాస్ న్యూస్ అక్టోబర్ 11**

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలం చౌడుపల్లి గ్రామంలో ఒక విశేషం చోటుచేసుకుంది. రైతు పొలంలో పండిన తియ్యదుంపలు (చిలకడదుంపలు) మానవ రూపాన్ని పోలి ఉండటం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేసింది. గ్రామస్తులు ఆసక్తిగా వీటిని చూడటానికి తరలివస్తున్నారు. కొందరు ఇవి సహజ ప్రకృతి అద్భుతమని భావిస్తే, మరికొందరు దీన్ని దేవుని సంకేతంగా భావిస్తున్నారు.రైతు కుటుంబం కూడా ఇంతకు ముందెన్నడూ ఇలాంటివి తమ పొలంలో పండలేదని చెబుతోంది. తియ్యదుంపలు మానవ ముఖం,చేతులు,కాళ్ల ఆకృతుల్లా కనిపించడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

## శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ ఎదుట రైతుల ధర్నా

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కారంపూడి : పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం పెదగార్లపాడు శ్రీ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద రైతులు శనివారం ధర్నా చేశారు. కారంపూడి మండలం ఇనపరాజుపల్లి గ్రామానికి చెందిన రైతులు మహిళలు భారీగా సిమెంట్ ప్యాక్టరీ వద్దకు చేరుకుని వంటావార్పు ద్వారా నిరసన తెలిపారు. తమ భూములు తీసుకుని తమ పిల్లలకు ఇంత వరకు ఉద్యోగాలు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఉద్యోగాలిస్తున్నారని, సమస్యపై నెల రోజుల క్రితం ఆందోళన చేస్తే 15 రోజుల్లో సమస్య పరిష్కారిస్తామని హామీనిచ్చినా ఇప్పటి వరకు పట్టించుకోలేదని విమర్శించారు. భూములిచ్చిన తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## దేశవ్యాప్తంగా గ్రామీణ బ్యాంకుల విలీన ప్రక్రియ ఏపీలో నాలుగు బ్యాంకులు ఒకటిగా

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 11 కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం, దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాలలోని 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను ఏకీకరించి, ఒక్కో రాష్ట్రంలో ఒకే గ్రామీణ బ్యాంకుగా మార్చే ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. ఈ విలీనం తర్వాత, దేశంలో ఉన్న 43 ఆర్ ఆర్ బిలు సంఖ్య 28కి తగ్గనుంది అని సమాచారం. ఈ నిర్ణయం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 4 బ్యాంకులు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లో 3 బ్యాంకులు, బీహార్, గుజరాత్, జమ్ము / కశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లో 2 బ్యాంకులు ూ ఒక్కో రాష్ట్రంలో ఒక్కో గ్రామీణ బ్యాంకుగా విలీనం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కానున్న 4 ప్రధాన గ్రామీణ బ్యాంకులు: ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సప్తగిరి గ్రామీణ బ్యాంకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు




ఈ నాలుగు బ్యాంకులు కలిపి "ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్" పేరుతో ఏర్పాటుకానున్నాయి. నాలుగు బ్యాంకుల డేటాను ఒకే సాంకేతిక ప్లాట్‌ఫామ్‌లోకి మార్చే ప్రక్రియలో భాగంగా, బ్యాంక్ అధికారులు ఖాతాదారులకు కీలక ప్రకటన విడుదల చేశారు. అక్టోబర్ 9, 2025 సాయంత్రం 6 గంటల నుంచి అక్టోబర్ 13 ఉదయం 10 గంటల వరకు, అన్ని బ్యాంకింగ్ సేవలు నిలిచిపోనున్నాయి. ఈ వ్యవధిలో బ్రాంచ్‌లు, ఏటీఎంలు, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, యూపీఐ, ఐఎంపీఎస్ వంటి అన్ని ఆన్‌లైన్ లావాదేవీలు నిలిపివేయబడతాయి ఖాతాదారులు సాధారణంగా ఉపయోగించే డిజిటల్ సేవలు అందుబాటులో ఉండవు, కాబట్టి ముందుగానే లావాదేవీలు ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

## టీటీడీ టికెట్లు వాట్సాప్‌లో ఇలా చిటికెలో బుక్ చేసుకోండి స్టెప్ బై స్టెప్

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 11 ఆంధ్రప్రదేశ్ సర్కారు వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించి అనేక రకాల సేవలను అందిస్తున్న విషయం తెలిసిందే. క్రమంగా మరిన్ని సేవలను ఇందులో చేర్చుతున్నారు. తాజాగా, టీటీడీకి సంబంధించి నాలుగు సేవలను వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి తెచ్చారు. స్లాటెడ్ సర్వదర్శన టోకెన్ సెంటర్స్ సమాచారంతో పాటు ప్రస్తుతం ఎన్ని టికెట్లు అందుబాటులో ఉన్నాయి? సర్వ దర్శనం క్యూలైన్ ఏ మేరకు ఉంది? శ్రీవారి దర్శనానికి ఎన్ని గంటలు పడుతోంది? శ్రీవాణి టికెట్లకు సంబంధించిన సమాచారం వంటివి దీని ద్వారా భక్తులు తెలుసుకోవచ్చు. రూమ్స్ కోసం డిపాజిట్ రీఫండ్ వివరాల వంటి సమాచారం కూడా అందుకోవచ్చు.

టికెట్లు ఇలా బుక్ చేసుకోవచ్చు..

9552300009 వాట్సాప్ నంబర్‌ను మీ మొబైల్‌లో సేవ్ చేసుకోండి.




వాట్సాప్ తెరిచి ఆ నంబర్‌కు "హాయ్" మెసేజ్ పంపండి.

మీకు కావాల్సిన సేవలను ఎంచుకోండి

అందుబాటులో ఉన్న ఆప్షన్ల నుంచి "ఆలయ బుకింగ్ సేవలు" ఎంచుకోండి.

దర్శన టిక్కెట్లు, సేవా రిజర్వేషన్లు, వసతి, ఇతర సేవలను బుక్ చేసుకోవడానికి చాట్‌బాట్ సూచనలు ఇస్తుంది.

స్లాటెడ్ సర్వదర్శనంతో పాటు సర్వ దర్శనం, శ్రీవాణి కౌంటర్ స్టేటస్ డిపాజిట్ రీఫండ్ లైవ్ స్టేటస్ ఆప్షన్లు ఉంటాయి.

వాట్సాప్‌లో బుకింగ్ వివరాలను అందుకుంటారు.

దాన్ని డౌన్‌లోడ్ చేసి ప్రింట్ తీసుకోండి.

## రిజర్వేషన్లలో 50శాతం మించి ముందుకు వెళ్తే ఏ కోర్టు అయినా అడ్డుపడుతుంది సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ



**హైదరాబాద్ నివాస్ న్యూస్**

అక్టోబర్ 11 రాజ్యాంగం, సుప్రీంకోర్టు ఆదేశాలను అధిగమించితే తప్పులు దొర్లే అవకాశం ఉందిలక్ష్మినారాయణ పాత పద్ధతిలో ఏన్నికలకు వెళ్తేనే మంచిది లక్ష్మినారాయణ బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కు వెళ్ళిన ప్రయోజనం ఉండదు. స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం చేస్తే అభివృద్ధికి నష్టం జరుగుతుంది: లక్ష్మినారాయణ

## ట్రంప్ సుంకాలకు వ్యతిరేకంగా 20న రాష్ట్ర వ్యాప్త నిరసనలు

అమరావతి బ్యూరో : అమెరికా అధ్యక్షులు ట్రంప్ సుంకాలకు వ్యతిరేకంగా ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్త నిరసనలకు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం, ఎపి రైతు సంఘం, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం పిలుపునిచ్చాయి. విజయవాడ ఎంబివికెలో శనివారం ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు వి కృష్ణయ్య, వై కేశవరావు, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం సూర్యనారాయణ, ఎపి కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం హరిబాబు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. 60 శాతం సుంకాలతో ట్రంప్ ప్రభుత్వం ఆక్వా రైతుల నడ్డి విరుస్తోందన్నారు.